# మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10: మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేయగా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మ గౌరవానికి తెలంగాణ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని, ధైర్యం, తెగువను చూపుతూ ఆనాటి దేశ్‌ముఖ్‌లు, రజకార్ల గుండెల్లో భయం పుట్టించి మహిళలకు స్ఫూర్తి ప్రదాతగా ఐలమ్మ నిలిచిందన్నారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలాగా ఉద్యమకారులకు అన్నంపెట్టి ఆదరించిన మహనీయురాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీనివాసులు, నాగరాజు, శేఖర్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, డాక్టర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీల్లో మౌలిక వసతులు కల్పించాలి

అంగన్‌వాడీ భవనాలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీటి వసతితోపాటు పెయింటింగ్ ఇతరత్రా సదుపాయాలతో ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అందుకు అవసరమైన జాబితాను సిద్ధం చేసి ఇవ్వాలని సీడీపీవోలను ఆదేశించారు. మరుగుదొడ్లు లేని 55భవనాల్లో మరుగుదొడ్లు, 6 భవనాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, వీటితో పాటు కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించేందుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు మంజూరు చేసి పనులు పూర్తయిన వాటికి బిల్లులు ఇవ్వాలని ఈఈ పంచాయతీ రాజ్ అధికారులను సూచించారు. కొత్తకోట మోడల్ స్కూల్ అదనపు గదులు, అవసరమైన తక్షణ మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులకు రెండో జత యూనిఫాం పంపిణీ వందశాతం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పీడీని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజులు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, జీసీడీవో శుభలక్ష్మి, డీఆర్‌డీవో ఉమాదేవి, డీఈలు ఉన్నారు.

### ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 10 : ప్రతి గర్భిణికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవం జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలోని పీహెచ్‌సీ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గర్భిణులను మొదటి త్రైమాసికంలోనే గుర్తించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ దవాఖానలోనే సాధారణ ప్రసవం జరిపించే విధంగా చూడాలని వైద్యాధికారిణి ఆదేశించారు. అదే విధంగా మండలంలో చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబల కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీకి వచ్చిన మహిళలతో మాట్లాడారు. అనంతరం ఆయన పాత తాసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. మరమ్మతులు చేయించి స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థకు ఇస్తే ఎలా ఉంటుందని అంచనా వేశారు.


వనపర్తి కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

### రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి

అంతకుముందు ఏదుట్ల రైతు వేదికలో అధికారులు పంట రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల గ్రూపింగ్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగి రుణమాఫీ జరగని రైతుల వివరాలు సరిచేశాక డబ్బులు జమ అవుతున్నాయని వ్యవసాయశాఖ అధికారి గోవింద్ నాయక్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట తాసీల్దార్ తిలక్‌రెడ్డి, వైద్య అధికారులు ఉన్నారు.

## బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ


మోజర్లలో బాలకృష్ణాచారిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, సెప్టెంబర్ 10 : మండలంలోని మోజర్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అభిజిత్‌చారి తండ్రి బాలకృష్ణాచారి కాలికి ఆపరేషన్ అయ్యి విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకొని బాలకృష్ణాచారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్, పార్టీ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, సతీశ్, తిరుపతయ్య, సురేశ్, యాదిరెడ్డి, బ్రహ్మంచారి, జితేంద్రాచారి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

### మృతదేహానికి నివాళులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10 : మండలంలోని చిమనగుంటపల్లి రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేశ్వర్‌రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు రవిప్రకాశ్‌రెడ్డి, మాధవరెడ్డి, నరేశ్, నర్సింహ, రాము తదితరులున్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి పెద్ద పీట


గోపాల్‌పేటలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

• ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 10 : మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రానున్న రోజుల్లో మహిళా సంఘాలన్నీ ఆర్థికంగా అభివృద్ధి సాధి స్తాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్‌పేట, రేవల్లి తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోపాల్‌పేట మండలంలో 49, రేవల్లి మండలంలో 23మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసనట్లు తెలిపారు. అనంతరం ఆయన రేవల్లి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వినాయక మండపాల వద్ద వినాయకుని దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో షాట్ సర్క్యూట్‌తో కాలిపోయిన ఫొటో స్టూడియో యజమానిని వర ప్రసాద్‌ను పరామర్శించి రూ. 5వేల ఆర్థిసాయం అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిలక్‌రెడ్డి, లక్ష్మీదేవి సింగిల్ విండో అధ్యక్షుడు రఘు, నాయకులు మంద సత్యశీలారెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి పట్టణానికి చెందిన 123మందికి కల్యాణలక్ష్మి, షాదీమబారక్ చెక్కులు మంజూరు కాగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణయ్య, నాయకులు కిచ్చారెడ్డి, వెంకటయ్య, సాయిచరణ్‌రెడ్డి, లక్కాకుల సతీశ్, సత్యశీలారెడ్డి, వైద్యులు పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యం సాగర్, నక్కరాములు, బాషా నాయక్, నారాయణ, లక్ష్మీరవియాదవ్, సత్యమ్మ శ్యాం చంద్రకళ, కృష్ణకుమారి, వినోద్, వెంకటేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్‌ఏఎస్ మాదిరి పరీక్ష

పెద్దమందడి, సెప్టెంబర్ 10: మండలంలోని చిలకటోనిపల్లి, వెల్టూరు గురుకుల బాలికల వి ద్యాలయం, ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాల, గట్ల ఖానాపూర్ ఎంపీహెచ్‌ఎస్‌లో మంగళవారం నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్‌ఏఎస్) ఎగ్జామ్ మాదిరి పరీక్షను నిర్వహించారు. ఈ మాదిరి పరీక్షను ఎంఈవో జయశంకర్, నోడల్ అధికారి విష్ణు పరి శీలించారు. అంతకుముందు వారు ఎన్‌ఏఎస్ మాదిరి పరీక్ష ప్రశ్నాపత్రాలను హెచ్‌ఎంలకు అందజేశారు.

### పాఠశాలల పరిశీలన

ధరూరు, సెప్టెంబర్ 10 : మండల కేంద్రం, మండలంలోని మన్నాపురం ప్రాథమి కోన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ డీసీఈబీ కార్యదర్శి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి పరిశీలించారు. అలాగే విద్యార్థులకు నిర్వహిస్తున్న మాక్ టెస్ట్‌లను, వంట రూ మ్‌లను పరి శీలించి ఏజెన్సీలతో మాట్లాడారు. కార్యక్రమంలో సీఆ ర్పీ నర్సింహులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కనిమెట్టలో బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

### ఘనంగా పోచమ్మ పండుగ

కొత్తకోట,సెప్టెంబర్10 : మండలంలోని పామాపురం, కనిమెట్ట గ్రామాల్లో మంగళవారం పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో పరమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గోవిందునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10 : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఎం, ఐద్వా మహిళ సంఘం, ఉద్యోగ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘన నివాళులర్పించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఐక్య వేదిక నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ పార్టీ కార్యాలయం, ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళలు, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి, సహాయ కార్యదర్శి సునీత, పద్మ, చంద్మమ్మ, అరుణ, రాధిక, లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, విజయ్, కృష్ణ, నాగన్న, అశోక్, రాములు, ఉద్యోగ ప్రజాసంఘాల నేతలు రాజారాంప్రకాశ్, డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, నాగరాజు, బాలేమియా, వెంకటస్వామి, పరమేశ్వరాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### అమరచింత మండలంలో..

అమరచింత, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో రజక సంఘం నాయకులు మంగళవారం ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి సవారన్న, కులాల సంఘాల నాయకులు విజయ్, పెద్ద బాలరాజు, రజక సంఘం నాయకులు శ్రీనివాసులు ఉన్నారు.


బీరెల్లిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


కొత్తకోటలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, రజక సంఘం నేతలు

### ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 10 : తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రజక సంఘం నేతలు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ

అయిజ, సెప్టెంబర్ 10 : భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధురాలు చాకలి ఐలమ్మ అని పలువురు కొనియాడారు. మంగళవారం పట్టణంలో పాత గ్యాస్ ఆఫీస్ సమీపంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్షావలి ఆచారి, మధుకుమార్, కృష్ణారెడ్డి, మధు, రవి, గోపాల్, నరేశ్ పాల్గొన్నారు.

### ఐలమ్మ అందరికీ ఆదర్శం

ఇటిక్యాల, సెప్టెంబర్ 10 : వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని తాసీల్దార్ నరేందర్ అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో సుజాత, ఆర్ఐ భీంసేన్‌రావ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### కొత్తకోట మండలంలో..

కొత్తకోట, సెప్టెంబర్ 10 : చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం వర్ధంతిని కొత్తకోట పట్టణంలోని ఆమె విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సుఖేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, పీజేబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల శ్రీనివాస్‌రెడ్డి, బోయేజ్, రామస్వామి, చంద్రయ్య, శ్రీనివాస్, బాలరాజు, వెంకటేశ్, మహేశ్, ఆంజనేయులు, కుర్మయ్య, రవి పాల్గొన్నారు.


వనపర్తి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

### ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

పాన్‌గల్,సెప్టెంబర్10: వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరాం, సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్, అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురష్కరించుకొని మంగళవారం మండలంలోని కేతేపల్లి, రేమద్దుల గ్రామాల్లో వేర్వేరు కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, సెప్టెంబర్ 10 : వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక మార్కెట్ కాంప్లెక్స్ వద్దనున్న ఆమె విగ్రహానికి మంగళవారం పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు అక్కి శ్రీనివాస గౌడ్ తెలంగాణ ఉద్యమకారుడు వెంకటన్న గౌడ్, సీపీఎం జిల్లా నాయకుడు మండ్ల రాజు, ఆంజ నేయులు, రజక సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, సెప్టెంబర్ 10 : మండలంలోని బీరెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి రజక సంఘం నాయకులు, బహుజన సేన జిల్లా అధ్యక్షుడు దానయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, చిన్న పరశురాముడు, బీసన్న, రామాంజ నేయులు, శ్రీనివాస్, మన్యం, ఇమ్మానియేలు, ఆదాం, శేషన్న పాల్గొన్నారు.

### ఎర్రవల్లి మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 10 : ఎర్రవల్లి మండలంలోని గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు రాగన్న, భీమేశ్వర్‌రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి వివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దలక్ష్మన్న, రాగన్న, తిమ్మప్ప, బీచుపల్లి, రామకృష్ణ, శివపురి, కురుమూర్తి, మధునాయుడు, మధుయాదవ్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులను మోసం చేస్తున్న దళారులు

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 10 : వేరుశనగ రైతులు దళారుల చేతుల్లో నలిగిపోతున్నారని పాలమూరు అధ్యాయన వేదిక సభ్యుడు ఇక్బాల్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌కు రైతులు తెచ్చిన వేరుశనగ పంటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పుల్లో మునిగి విలపిస్తున్న రైతు పంటను జిల్లా నలు మూలల నుంచి అమ్మకానికి గద్వాల మార్కెట్‌కు తరలిస్తే ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగా వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, అధికారులు గాలికి వది లేరని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళారుల మోసాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వెంక టేశ్వర్లు, కృష్ణయ్య, గోవిందు, రాములు, దేవదాసు ఉన్నారు.

### చెరువులో మొక్కలు తొలగిస్తాం

మల్దకల్, సెప్టెంబర్ 10 : మండలంలోని ఎల్కూర్ గ్రామంలోని పెద్ద చెరువులోని పిచ్చి మొక్కలు, ముళ్ల కంప చెట్లను తొలగించటానికి చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డీఈ ఇమ్మానియల్ తెలిపారు. రెండు రోజులు కిందట గ్రామానికి కొందరు వ్యక్తులు చెరువె అలుగు పారే వద్ద పిచ్చి మొక్కలు ఉన్నాయని వాటిని తొలగిస్తేనే నీటిని వదులుకునేందుకు వీలు అవుతుందని ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఈ రైతులు, మత్స్యకారులతో కలిసి మంగళవారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అలుగు పారే వద్ద ముళ్ల కంపలు, పిచ్చి మొక్కలు మొలచి ఉన్నాయని దీంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. అందుకని వచ్చే వేసవిలో ముందుగానే వీటికి ప్రత్యేక నిధులు కేటాయించి మొక్కలను తీసి వేస్తామన్నారు, ప్రస్తుతం పనులు చేయడానికి వీలు కాదన్నారు.

### గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యం

పెబ్బేరు, సెప్టెంబర్ 10: పెబ్బేరు పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలో మంగళవారం గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైందని ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు. మృతుడి వయసు 70 ఏండ్లు ఉండొచ్చని, కుడి కాలికి గాయం అయిందన్నారు. శవాన్ని వనపర్తి దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

• అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు

గద్వాల,సెప్టెంబర్ 10 : తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి తరం ఆమె త్యాగం, పట్టుదలను ఆదర్శంగా తీసుకొని తమ జీవితాల్లో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో అధికారులు రమేశ్‌బాబు, వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఆవరణలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


షాపూర్‌లో గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

ఖిల్లా ఘణపురం, సెప్టెంబర్ 10 : వానకాలంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని షాపూర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమంలో ఆయన వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. గ్రామంలో జ్వరం సర్వే, యాంటీ లార్వా సర్వే చేస్తూ డెంగీ పాజిటివ్ కేసు నమో దైన ఇంటిలో పైరిత్రం పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగీ పాజిటివ్ వచ్చిన వ్యక్తుల నుంచి రక్త నమూనాలను సేకరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయనిధి సేకరించిన ఆర్టీసీ కార్మికులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 10 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు వచ్చి సర్వం కోల్పోయిన బాధితుల సహాయార్థం వనపర్తి ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ సభ్యులు మంగళవారం సహాయనిధిని జమ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వరద బాధితుల సహాయార్థం కమిటీ సహాయనిధిని సేకరించిందని, మొత్తం రూ.4,700 జమ అయ్యాయని ఈ నిధిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బోడ కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి నాగేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.


సహాయనిధిని సేకరిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నేతలు

### 'నవోదయ'లో దరఖాస్తులకు ఆహ్వానం

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 10 : నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెం గ్రామంలోని నవోదయ విద్యాలయంలో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జనవరి 18, 2025న నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అలంపూర్, సెప్టెంబర్ 10 : నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జి ఎస్సై ఎస్‌ఎం బాషా అన్నారు. మంగళవారం అలంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులకు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీతోపాటు తోటి వాహనదారులకు ప్రమాదకరమన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు బాధ్యులవుతారని హెచ్చరించారు.

### ఆకతాయిలు వేధిస్తే పోలీసులను ఆశ్రయించాలి

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 10 : బాలికలు, యువతులను ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని షీ టీం సభ్యులు దివ్యవాణి పేర్కొన్నారు. ఎస్పీ తోట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ స్కూల్ విద్యార్థులకు షీ టీం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులను వేధింపులకు గురి చేసినా, ర్యాగింగ్ పాల్పడిని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు హన్మంత్, లోకేశ్వరి ఉన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

అమరచింత, సెప్టెంబర్ 10: సీజనల్ వ్యాధులపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ప్రత్యేకాధికారి లక్ష్మప్ప, కమిషనర్ నూరుల్‌నదీబ్ పేర్కొన్నారు. పట్టణంలోని రెండో వార్డులో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించగా వారు తనిఖీ చేశారు. కాలనీవాసులకు అంటు వ్యాదులు, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపి, కౌన్సిలర్లు మాధవి, లావణ్య, విజయ రాములు, రాజ్‌కుమార్, ఉషరాణి, లక్ష్మి ఉన్నారు.

### పంటల వివరాల నమోదు పరిశీలన

ఉండ వెల్లి, సెప్టెంబర్ 10 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో అనిత ఆధ్వర్యంలో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సక్రియానాయక్ పాల్గొని రైతులు, సాగుచేసిన పంటల వివరాల నమోదు ప్రక్రియను పరి శీలించారు. రైతుల నుంచి దర ఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ.. కొంత కాలంగా అధిక వర్షాలతో నష్టపోయిన పంటలకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు గ్రామసభలు నిర్వహించి పంటల సాగులో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

### రేపు జాబ్ మేళా

గద్వాల రూరల్, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ సహకారంతో ఈనెల 12న బీసీ స్టడీ సర్కిల్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక మంగళవారం ప్రకటనలో తెలిపారు. కేఎల్ గ్రూపు, వినూత్న ఫర్టి లైజర్, ప్రథం ఫౌండేషన్ వారు అభ్యర్థులను జాబ్ మేళాలో ఎన్నుకుంటున్నారన్నారు. పదో తరగతి అర్హత గల నిరుద్యోగులు జాబ్ మేళాను విని యోగించుకోవాలన్నారు. వివరాలకు 6303430789, 9505904444 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

### వారానికి రెండురోజులు డ్రైడే పాటించాలి

ఆత్మకూరు, సెప్టెంబర్ 10: వారానికి రెండు రోజులు మంగళ, శుక్రవారాల్లో తప్పనిసరిగ్గా డ్రైడే పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని పట్టణంలోని రెండో వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని మురుగు కాల్వలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. నిల్వ నీటిలో ఆయిల్‌బాల్స్ వేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

### జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ధరూరు, సెప్టెంబర్ 10 : గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్‌ను వెంటనే పర్మినెంట్ చేసి, ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీవోకు గ్రామ పంచాయతీ వర్కర్లు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు నాగన్న, తిమ్మప్ప, శంకరయ్య, సవారన్న, శంకరమ్మ, బీసన్న, రంగమ్మ, సుజాతమ్మ, అనంతమ్మ పాల్గొన్నారు.